



# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 29-02-2024 సంపుటి : 06 సంచిక : 171 పేజీలు : 8 వెల : రూ 3-00

# తెలంగాణలో ప్రధాని మోదీ టూర్ ఫిక్స్..

## దానికి ముందే ఎంపీ అభ్యర్థుల ప్రకటన..?



పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడు పెంచింది.. 17 సీట్లలో దాదాపు 10కి పైగా సీట్లే టార్గెట్‌గా ముందుగు దూసుకెళ్తోందిన.ఇప్పటికే9.. తెలంగాణలో ఎన్నికల శంఖారావం పూరించిన భారతీయ జనతా పార్టీ.. ఎన్నికల కోడ్ కంటే ముందే ప్రధాని సహా అగ్రనేతల పర్యటనతో ప్రచారాన్ని మరింత హోరెత్తించబోతుంది. అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర నేతలు ప్లాన్ చేశారు. మార్చి 4, 5 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రాబోతున్నారు. 4న ఆదిలాబాద్ జిల్లా కార్యక్రమాల్లో, 5న సంగారెడ్డి జిల్లా ప్రొగ్రామ్స్ లలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలతో పాటు పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభల్లో మోడీ పాల్గొంటారు. మార్చి 4న ఉదయం ప్రధాని మోడీ నాగ్ పూర్ ఎయిర్ పోర్ట్ నుంచి 9.20 కి హెలికాప్టర్ లో బయలుదేరుతారు. 10.20కి ఆదిలాబాద్ చేరుకొని.. 11 గంటల వరకు పలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఆ తర్వాత 11.15 నుంచి 12 గంటల వరకు ఆదిలాబాద్‌లో జరిగి బిజెపి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారు. తర్వాత ఆదిలాబాద్ నుంచి నాందేడ్ మీదుగా తమిళనాడు బయలుదేరి వేళ్తారు. తమిళనాడులో కార్యక్రమాలు పూర్తి చేసుకొని తిరిగి 7.45 కి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి రాజ్ భవన్ లోనే ప్రధాని బస చేయనున్నారు.ఆ తర్వాత మార్చి 5న ప్రధాని మోడీ సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు బేగం పేట్ ఎయిర్ పోర్టు నుంచి సంగారెడ్డి బయలుదేరి వేళ్తారు. 10.45 నుంచి 11:15 వరకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఆ తర్వాత సంగారెడ్డిలో బిజెపి భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తారు. ఆ సభ తర్వాత తిరిగి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకొని అక్కడి నుంచి ఒడిశా బయలుదేరి వెళ్తారు. విజయ సంకల్ప యాత్రలతో ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి.. ప్రధాని మోడీ రాకతో దాన్ని మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది. మోడీ పర్యటనలకు ఇప్పటికే భారీ ఏర్పాట్ల దిశగా పార్టీ వెళ్తోంది. మరోవైపు ప్రధాని మోడీ ఎలాంటి సందేశం ఇస్తారు.. తెలంగాణకు ఏం ప్రకటిస్తారన్న చర్చ మొదలైంది.ఇదిలాఉంటే.. పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే.. సిట్టింగ్ స్థానాలతోపాటు.. మరికొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

## వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

అమరావతి,ఫిబ్రవరి28: రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అనిసిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గానుఅర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాల యం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడు తూ.. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నలఖాతాల్లో రూ. 1,078. 36 కోట్లు జమ చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ. 34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ. 17,500 ఇస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు



భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యింది. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ. 215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం.ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ. 1,294.38 కోట్లు అందించాం. ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ. 12500 బదులు వేయి పెంచి రూ. 13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ. 67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామని అన్నారు. 9 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ. 45వేల మేర మేలు జరుగుతుంది.

# ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ డిక్లరేషన్: షర్మిల

అమరావతి: మార్చి 1న తిరుపతి సభలో ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకటిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఎపికి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో అందరికీ తెలుసునని పేర్కొన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. విపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేకహోదా కోసం వైఎస్ఆర్‌సిపి పోరాడిందని, ఇప్పుడు ప్రత్యేక హోదా గురించి ఎందుకు మాట్లాడడం లేదని దుయ్యబట్టారు. ఎపికి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతిలో ప్రకటించారని, పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని కేంద్రం ఎందుకు విస్మరించిందని షర్మిల ప్రశ్నించారు. ప్రధాని మోడీ హామీ ఇచ్చిన చోటనే కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించనుందని చెప్పారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని పార్లమెంటులో బిజెపి అడిగిందని, ఎపిని హార్డ్‌వేర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని మోడీ ఇచ్చిన విషయాన్ని ఎందుక మర్చిపోయారని ధ్వజమెత్తారు. ఎపిలో పెట్రోలియం రీసెర్చ్ సెంటర్‌ను



నిర్మిస్తామని పిఎం మోడీ అన్నారని తెలిపారు.

# ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, ఫిబ్రవరి 28:- నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తై ప్రింటింగ్ చేసిన డాక్యుమెంట్లను త్వరితగతిన పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత డివిజనల్ అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలి కాన్ఫరెన్స్ ద్వారా అదేశించారు. బుధవారం ఉదయం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, ఫార్మ్స్ డిస్పోజల్ అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు , మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ఇళ్ళ పట్టాలకు సంబంధించి 62 వేల వరకు రిజిస్ట్రేషన్ పూర్తయి, సిసిఎల్ఎ నుండి 45 వేలు డాక్యుమెంట్లు వచ్చాయని, అందులో కేవలం 8,357 డాక్యుమెంట్లు మాత్రమే పంపిణీ చేశారన్నారు.. ఆదోని డివిజన్ లోని ఆదోని రూరల్, మంత్రాలయం, ఎమ్మిగనూరు పత్తికొండ డివిజన్లోని చిప్పగిరి, కృష్ణగిరి కర్నూలు డివిజన్ లోని కర్నూల్ అర్బన్, వెల్దుర్తి మండలాలో ఇంకా పంపిణీ ఎందుకు మొదల కాలేదని సంబంధిత డివిజనల్ అధికారులను ప్రశ్నించారు.. ఈ కేవైసీ ఆప్షన్ రాగానే పంపిణీ చేయాలనే ఆలోచనతో పంపిణీ చేయలేదని కలెక్టర్ దృష్టికి డివిజనల్ అధికారులు తీసుకొని రాగా ఈ కేవైసీ రాకున్నా కూడా ఇతర మండలాలో పంపిణీ చేస్తున్నట్లే పంపిణీ చేయాలని, ఈ కేవైసీ ఆప్షన్ రాగానే మరలా ఇంకొకసారి వెళ్లి ఈ కేవైసీ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కి సంబంధించి జిల్లాకు వచ్చిన ఆరోగ్య శ్రీ కార్డులను సంబంధిత మండలాల ఎంపిడిఓ లకు, మునిసిపల్ కమిషనర్ లకు మంగళవారం మధ్యాహ్నం లోపు చేర్చాలని చెప్పడం జరిగిందని, అయితే చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద మండలాలకు ఇంకా చేరలేదని కలెక్టర్ ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ను ప్రశ్నించారు..వెహికల్స్ బ్రేక్ డౌన్ కావడం వల్ల కొంత సమస్య ఏర్పడిందని,(ఈ రోజు) బుధవారం ఉదయం 9 గంటలలోపు చేరతాయని ఆయన కలెక్టర్ కు సమాధానం ఇచ్చారు....జిల్లాలో కొన్ని మండలాలు 1500, 1300 కార్డులు పంపిణీ చేస్తుంటే గూడూరు, ఓర్వకల్లు, కల్లూరు మండలాలు మాత్రం తక్కువ శాతంలో కార్డులు పంపిణీ చేస్తున్నారని, రేపటి లోపు పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు..ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసే సమయంలో ఖచ్చితంగా ఈకేవైసీ తీసుకోవాలని అన్ని మండలాల ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశ్రీ



కార్డుల పంపిణీ శాతాన్ని మండలాల వారీగా 2 గంటలకు ఒకసారి నివేదికలు పెట్టాలని, వాటితో పాటు ఆరోగ్యశ్రీ యాప్ ఇన్స్టాలేషన్ కి సంబంధించిన నివేదికలు కూడా పెట్టాలని జిల్లా పరిషత్ సిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. నివేదికలలో చూపించిన ఆరోగ్యశ్రీ కార్డుల సంఖ్యకు, ఎమ్మిగనూరు, పత్తికొండ మండలాలకు పంపిన కార్డుల సంఖ్యలో వ్యత్యాసం ఉందని సంబంధిత మండలాల ఎంపీడీవోలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అన్ని మండలాల మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని వ్యత్యాసం లేకుండా అప్డేట్ చేయాలని ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్, డిఎమ్హెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని రకాల దరఖాస్తులకు సంబంధించి ప్రతి రోజు 5 వేల దరఖాస్తులు డిస్పోజ్ చేయాలని చెప్పడం జరిగిందని, అయితే నిన్న కేవలం 1700 దరఖాస్తులు మాత్రమే డిస్పోజ్ చేశారన్నారు. .త్వరితగతిన వీటిని పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ..

# పిఎం కిసాన్ క్రింద 2,34,151 మందికి రూ.47.06 కోట్లు జమ

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి

-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28-.జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద రైతులకు వరుసగా ఐదవ ఏడాది మూడవ విడతగా జిల్లాలో అర్హులైన 2,34,151 మందికి రూ. 47.06 కోట్ల రూపాయల లబ్ది రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అలాగే వైఎస్సార్ సున్నా వడ్డీ కార్యక్రమంలో భాగంగా రబీ 2021-22, ఖరీఫ్ 2022 లో రుణాలు పొంది సకాలంలో చెల్లించిన అర్హులైన 25,029 మంది రైతన్నలకు 11.08 కోట్లు జమ చేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గానికి సంబంధించి 48,990 మంది రైతులకు రూ. 20.36 కోట్లు, బనగానపల్లె నియోజకవర్గానికి సంబంధించి 49,145 మంది రైతులకు రూ. 15.03 కోట్లు, డోన్ నియోజకవర్గానికి సంబందించి 37,337 మందికి రూ. 8.28కోట్లు, నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించి 42,300 మందికి రూ. 12.37కోట్లు, నంద్యాల నియోజకవర్గానికి సంబంధించి 16,121 మందికి రూ. 6.02కోట్లు, పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 15,649 మంది రైతులకు రూ. 5.04కోట్లు, శ్రీశైలం



నియోజకవర్గానికి సంబంధించి 29,053 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 8.52కోట్లు వెరసి మొత్తం 2,34,151 మంది రైతులకు రూ. 47.06 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసి అండగా నిలిచిందని జేసీ వివరించారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు పెద్ద ఎత్తున రైతు భరోసా ఆర్థిక లబ్దిని రాష్ట్ర ముఖ్యమంత్రి చేకూరుస్తున్నారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట కంటే మిన్నగా చెప్పిన సమయానికి వైయస్సార్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తున్నమనరాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. అటవీ భూములు సాగు చేసుకునే రైతులకు కూడా రైతు భరోసా సహాయాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం రైతు సోదరులకు రైతు భరోసా, వైయస్ ఆర్ సున్న వడ్డీ పంట రుణాల చెక్కును అందజేశారు.

# సంపాదకీయం

గురువారం 29-02-2024

## సందేశ్ ఖలీలో ఏం జరుగుతోంది..

పశ్చిమ బెంగాల్.. గందరగోళంగా ఉంది. అలజడితో అట్టుడికి పోతోంది. ఎవరైతే మమతా బెనర్జీకి ఓటు బ్యాంకు అనుకున్నారో వారిలో తిరుగుబాటు వచ్చింది. మహిళలు రోకళ్లు, చీపుర్లతో బయటకు వచ్చి రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీన్ని తప్పించుకోవడం కోసం రకరకాల విన్యాసాలు చేస్తోంది సీఎం మమతా బెనర్జీ.ఆదివాసులు, దళితులు, ఓబీసీలకు నాయకత్వం లేదు సందేశ్ ఖలిలో.. దళితులు, ఆదివాసీలు ఇప్పుడు బీజేపీకి వెన్నుదన్నుగా నిలుస్తోంది. దేవుడు ఇంటెలెక్చువల్స్ అని చెప్పుకునే మేధావులు బీజేపీ ఎక్కడ ఎదుగుతుందోనని ఆ పార్టీకి వ్యతిరేకంగా విష ప్రచారం చేసి బెంగాల్ లో ఎదగకుండా చేశారు. పశ్చిమ్? బెంగాల్?లోని నార్త్? 24 పరగనాస్? జిల్లాలో ఉంటుంది ఈ సందేశ్?ఖలి. సుందర్?బన్స్?లో ఇదొక చిన్న ద్వీపం. బంగ్లాదేశ సరిహద్దుకు అతి సమీపంలో ఉంటుంది. ఈ ప్రాంతానికి వెళ్లాలంటే.. బోటు ఒక్కటే మార్గం!ఇంత చిన్న ప్రాంతం.. ఇప్పుడు దేశవ్యాప్తంగా వార్తలకెక్కింది. టీఎంసీ నేతలపై స్థానికులు, మరీ ముఖ్యంగా.. మహిళలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు."పార్టీ (టీఎంసీ) సభ్యులు ఇంటింటికి వెళతారు. అందమైన అమ్మాయి, అందమైన భార్య కోసం వెతుకుతారు. నచ్చితే.. వాళ్లని పార్టీ ఆఫీస్?కు తీసుకెళతారు. ఒకటి కాదు రెండు కాదు.. చాలా రాత్రుళ్లు అక్కడే పెట్టుకుంటారు. వాళ్లు సంతృప్తి చెందే వరకు అక్కడే ఉంచుకుంటారు," అని ఓ మహిళ చెబుతున్న వీడియో ఇప్పుడు సోషల్? మీడియాలో వైరల్?గా మారింది. "పెళ్లి కాకుండా కొందరు.. భర్తలుగా ప్రవర్తిస్తూ ఉంటారు. ఇంకొందరు పురుషులు.. ఏం చేయలేక.. తమ భార్యలను వదులుకోవాల్సి వస్తోంది. మమ్మల్ని బాధ పెడుతున్నారు. ఇక్కడి మహిళలకు భద్రత లేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు,'' అని మరో మహిళ చెప్పుకొచ్చింది."మహిళలను టీఎంసీ పార్టీ ఆఫీసుకు తీసుకెళతారు. రాత్రంతా అక్కడే పెట్టుకుని ఉదయం వదిలేస్తారు," అని ఇంకో మహిళ వివరించింది.సందేశ్?ఖలి ప్రజలు ఆరోపణల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు షేక్? షాజహాన్?. ఆయన ఒక స్థానిక జిల్లా పరిషద్? సభ్యుడు. మహిళలందరు.. ఆయనే ప్రధాన నిందితుడు అని ఆరోపిస్తున్నారు. అత్యాచారాలు, లైంగిక దాడులే కాకుండా.. భూములు కూడా లాగేసుకున్నారని, ఆయనపై ఆరోపణలు ఉన్నాయి."షేక్? షాజహాన్?, ఆయన సన్నిహితులు.. సందేశ్?ఖలిలో బీభత్సం సృష్టిస్తున్నారు. ఎస్?సీ, ఎస్?టీ సమాజ హక్కులను అనేకమార్లు ఉల్లంఘించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించారు. ప్రజల భూములను బలవంతంగా లాక్కున్నారు," అని బీజేపీ ఎమ్మెల్యే సువేందు అధికారి మండిపడ్డారు.సందేశ్?ఖలిలో రెండు రోజుల క్రితం హింసాత్మక ఘటన జరిగింది. టీఎంసీ సభ్యులకు వ్యతిరేకంగా పలు దుకాణాలను తగలబెట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో 144 సెక్షన్? నడుస్తున్నట్టు తెలుస్తోంది. కాగా.. ఆ ప్రాంతంలో మహిళలు చాలా ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది. చెప్పులు, లాఠీలు పట్టుకుని వారందరు రోడ్ల మీదకు వచ్చినట్టు సమచారం.కేరళలో ఉన్న పశ్చిమ్? బెంగాల్? గవర్నర్? ఆనంద్? బోస్?.. సందేశ్?ఖలి ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే, అక్కడి నుంచి బయలుదేరారు. తాజా పరిణామాలతో పశ్చిమ్? బెంగాల్?లో రాజకీయ దుమారం చెలరేగింది. సీఎం మమతా బెనర్జీ మౌనంగా ఉండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మమతా బెనర్జీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని బీజేపీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ షేక్? షాజహాన్?.. ఒక పవర్?ఫుల్? టీఎంసీ లీడర్?అని తెలుస్తోంది. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఆయన పరారీలో ఉన్నారు. జనవరిలో ఆయన ఇంట్లో రైడ్? చేయడానికి ఈడీ ప్రయత్నించింది. కానీ వందలాది మంది టీఎంసీ కార్యకర్తలు.. ఈడీ వాహనాలను అడ్డుకుంది గందరగోళం సృష్టించారు. అదే అదనుగా ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇప్పటివరకు ఆయన జాడ కనిపించడం లేదని సమాచారంఅందుకే మోడీ మార్చి మొదటి వారంలో మూడు సార్లు బెంగాల్ కు వెళు తున్నారు.

## తెలంగాణ ఈఏపీసెట్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం.. ఏప్రిల్ 6వ తేదీ వరకు స్వీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 28: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించనున్న ఇంజినీరింగు, వ్యవసాయ, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష 'టీఎస్ఈఏపీసెట్-2024'కి ఫిబ్రవరి 26 నుంచి అన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.తొలిరోజు 3,113 దరఖాస్తులు వచ్చాయి. ఇంజినీరింగుకు 1,983, వ్యవసాయం ? ఫార్మసీకి 1,130 చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సెట్ కన్వీనర్ బీడీ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఉంటుంది. రూ. 250 ఆలస్య రుసుంతో




ఏప్రిల్ 9వ తేదీ వరకు, రూ. 500 ఆలస్యం రుసుంతో ఏప్రిల్ 14వ తేదీ వరకు, రూ. 2500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 19 వరకు, రూ. 5000 ఆలస్య రుసుంతో మే 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో ఇప్పటికే కన్వీనర్ డాక్టర్ బి డీన్ కుమార్ వెల్లడించారు. మే 9, 10వ తేదీల్లో ఇంజినీరింగ్ కోర్సులకు, మే 11, 12 తేదీల్లో అగ్రికల్చర్ కోర్సులు, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు.తెలంగాణ హార్టికల్చర్ ఆఫీసర్ల నియామకాలకు నిర్వహించిన రాత పరీక్షలో షార్ట్‌లిస్టుకు ఎంపికైన అభ్యర్థులందరికీ ధ్రువపత్రాల పరిశీలన ఫిబ్రవరి 29న చేపట్టనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఫిబ్రవరి 27న (మంగళవారం) ఓ ప్రకటనలో వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్ ఎడ్‌సెట్(బీఈడీ) తుదివిడత కౌన్సెలింగ్ ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు తుది విడత షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి కన్వీనర్ విడుదల చేశారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 3 వరకు వెబ్ కౌన్సెలింగ్ నమోదు, ఫిబ్రవరి 29 నుంచి మార్చి 3 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. వెబ్ ఐచ్ఛికాలు మార్చి 2 నుంచి 5 వరకు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మార్చి 6న వెబ్ ఆప్షన్ల మార్పుకు అవకాశం కల్పించారు. సీట్ల కేటాయింపు మార్చి 9న చేయనున్నట్లు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు మార్చి 11 నుంచి సంబందిత కాలేజీల్లో చేరాల్సిందిగా తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే సీయూఈటీ ? యూజీ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పరీక్షను హైబ్రిడ్ పద్ధతి (ఆన్‌లైన్/ఆఫ్‌లైన్)లో రోజుకు రెండు మూడు షిఫ్టుల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తెలిపింది. కొన్ని కేంద్రాల్లో ఆన్‌లైన్ (సీబీటీ), మరికొన్నింటిలో పేపర్, పెన్ను (ఆఫ్‌లైన్) విధానంలో పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేసింది. గతంలో మాదిరిగా 10 సబ్జెక్టులు కాకుండా ఈ సారి ఒక్కో అభ్యర్థి గరిష్ఠంగా ఆరు సబ్జెక్టుల్ని మాత్రమే ఎంచుకొనేందుకు అవకాశం కల్పించారు. సీయూఈటీ ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 26 అర్ధరాత్రి 11.50 గంటల వరకు స్వీకరించనున్నారు. ఇక ప్రవేశ పరీక్షను మే 15 నుంచి 31 మధ్య వివిధ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. తెలుగు సహా మొత్తం 13 భాషల్లో 27 సబ్జెక్టులకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష ఫలితాలు జూన్ 30న విడుదల చేస్తారు.


## అదనపు కట్నం కోసం భర్త దారుణం.. పెళ్లైన రెండు నెలలకే వివాహిత మృతి!



వర్ధన్నపేట, ఫిబ్రవరి 28: కాలం మారుతోన్నా.. సాంకేతిక అభివృద్ధి చెందుతోన్న దురాచారాలు మాత్రం మాసిపోవడం లేదు. సమాజంలో ఆడవారి దుస్థితి నానాటికీ దిగజారీ పోతుంది.పెళ్లిపేరిట పుట్టినిళ్లు, మెట్టినిళు అని విభజించి ఎక్కడా సరైన ఆశ్రయం, రక్షణ దొరక్కా నిత్యం ఎందరో పడతులు ప్రాణాలు వదులుతున్నారు. మరోవైపు లక్షల డబ్బు కుమ్మరించి వరుడిని కొనుక్కున్నా.. అదనపు కట్నం కావాలని వేధించే అత్తింటి ఆగడాలు వరకట్నం వేధింపులు ఆగడం లేదు. తాజాగా కోటి ఆశలతో సంసారమనే కొత్త జీవితంలో అడుగుపెట్టిన నవవధువుకు రెండునెలలకే నిండు నూరేళు నిండిపోయాయి. అత్తింటి సూటిపోటి మాటలు, అదనపు కట్నం కోసం శారీరక హింసలు ఎన్ని అగచాట్లు పెట్టిన పంటిబిగువున భరించింది. ఆహారం పెట్టకుండా కడుపు కాల్చినా సహించింది. చివరకు కట్టుకున్నవాడే కాలయముడై దాడి చేయడంతో మనసు ముక్కలైన ఆమె మృత్యువే శరణ్యమని భావించి తనువు చాలించింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చోటుచేసుకున్క ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బేతి విజయ- వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె అర్చన (28). ఆమెను వరంగల్ జిల్లా కొత్తవాడకు చెందిన కందగట్ల విజయలక్ష్మి- వెంకటయ్య దంపతుల కుమారుడు సందీప్‌కు ఇచ్చి 2022 డిసెంబరు 18న వివాహం జరిపించారు. కట్నంగా రూ.8 లక్షలు కూడా ఇచ్చుకున్నారు. రెండు నెలలు కాపురం సవ్యంగానే సాగింది. కానీ ఆ తర్వాతే అత్తింటి వారి అసలు రూపాలు బయటపడ్డాయి. భర్త, అత్తింటివారు అదనపు కట్నం కోసం అర్చనను వేధించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో సందీప్‌కు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం రావడంతో కాపురం భాగ్యనగరానికి మార్చారు. అక్కడికి వెళ్లాక భర్త సందీప్ మరింతగా వేధించసాగాడు. అదనపు కట్నం కోసం అర్చనను శారీరకంగా, మానసికంగా హింసించాడు. ఆహారం కూడా పెట్టకుండా భార్యను నానాహింసలకు గురిచేశాడు. ఈ విషయాలన్నీ ఫోన్‌లో తరచూ తల్లిదండ్రులకు చెప్పి బాధపడేది.ఫిబ్రవరి 24న అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతర కోసం అర్చన దంపతులు వరంగల్‌కు వచ్చారు. ఆ మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 25న రాత్రి అర్చన కుటుంబ సభ్యులకు సందీప్ ఫోన్ చేసి, ఆమెను వెంటనే తీసుకెళ్లాలని చెప్పాడు. ఆ ప్రకారంగానే 26న తల్లిదండ్రులతో వరంగల్ వెళ్లిన అర్చన ఆరోగ్యం అప్పటికే క్షీణించింది. అదేరోజు రాత్రి అపస్మారక స్థితికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భర్త, అత్తమామల వేధింపుల వల్లే తమ కూతురు మృతి చెందిందంటూ అర్చన తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ విలపించారు. మృతురాలి తల్లి విజయ మంగళవారం అల్లుడు సందీప్ సహా అతని కుటుంబ సభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## కాంగ్రెస్ నేతలకు భారతరత్న ఇచ్చిన ఘనత బీజేపీదీ.. టీవీలి సమ్మిట్‌లో అమిత్ షా..

దేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్న, పద్మ అవార్డుల విషయంలో బీజేపీ, ఎన్డీయో, మోదీ ప్రభుత్వాలు ఎలాంటి రాజకీయం చేయలేదని అమిత్‌షా తెలిపారు. భారతరత్న, పద్మ అవార్డులను ఇంట్లో కుటుంబ సభ్యులకు పంపిణీ చేయలేదని కేవలం అర్హులకు మాత్రమే ఇచ్చామని చెప్పుకొచ్చారు.ముందుగా భారతరత్న అవార్డు ఇచ్చిన




తర్వాతే కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆ తర్వాతే కొందరు బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి కూడా బీజేపీ భారతరత్న ఇచ్చిందన్నారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చి బీజేపీ ఏం సాధించిందని అమిత్‌షా ప్రశ్నించారు. తరుణ్ గొగోయ్‌కి భారతరత్న ఇచ్చి ఏం సాధించారన్నారు.తాత, నాన్న, అమ్మలకు భారతరత్న ఇచ్చే పార్టీ కాంగ్రెస్ కాదని అన్నారు. భావజాలం లేదా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా తాము వారిని గౌరవిస్తామని చెప్పుకొచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ఇవ్వడానికి ఎన్ని సంవత్సరాలు పట్టిందన్నారు.పద్మ అవార్డులను అర్హులైన వారికే ఇచ్చారని అమిత్ షా అన్నారు. అంతకుముందు కొంతమంది జర్నలిస్టుల సిఫార్సుతో అవార్డులు ఇచ్చే వారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు.కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న సర్దార్ పటేల్‌ను తాము గౌరవించామని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. ప్రగల్భాలు పలికే వ్యక్తుల కేటాయింపులు రాజకీయంగా చేయరాదన్నారు. అర్హులైన వారికి భారతరత్న ఇచ్చే పనిని ప్రధాని మోదీ చేశారనని అమిత్ షా చెప్పుకొచ్చారు.

## పెద్దల సభల్లో రాజకీయాలు ఒత్తిళ్లు, స్వలాభాలు, బుజ్జగింపుల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 దేశంలో సాధారణ ఎన్నికలకు సుమారు 40 రోజుల ముందు రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. ఏకంగా 56 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఈ నెలలో విడుదల కావడం తెలిసిందే. అయితే.. షెడ్యూల్ విడుదల కాగానే.. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు, తెలంగాణలోని మూడు స్థానాలు సహా.. పలు రాష్ట్రాల్లో మొత్తంగా 41 స్థానాలకు ఆయా పార్టీలు ఏకగ్రీవంగా తమ అభ్యర్థులను ఎన్నుకుని... పెద్దల సభకు ప్రమోట్ చేసుకున్నాయి. ఇలా.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మంచిదా? కాదా? అనే చర్చ కూడా సాగింది.ఇదిలా వుంటే, మిగిలిన 15 స్థానాలకు తాజాగా మంగళవారం పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కానీ.. ఇది ఫక్తు.. ఒత్తిళ్లు, స్వలాభాలు, బుజ్జగింపులతో నిండిపోవడంతో పెద్దల సభ ఎన్నికలపై పెద్ద మచ్చే వేసేసింది. తాజాగా రాజ్యసభకు ఏకగ్రీవాలు కాని మూడు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించింది. వీటిలో అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ ఉంది. ఇక్కడ 10 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అదేవిధంగా దక్షిణాదిలోని కర్ణాటకలో నాలుగు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక రాజ్య సభ సీటు కూడా పోలింగ్ జరిగింది.బీజేపీ అధికారంలో ఉన్న అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఇక్కడ అత్యధికంగా 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. పోరు హోరాహోరీగానే ఉంటుందని అంచనా వేసినట్టే అలానే జరిగింది. కానీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. బీజేపీ కి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ వేయడంతో ఇక్కడ అంచనా తప్పిపోయింది. దీంతో బీజేపీకి ఎమ్మెల్యేల సంఖ్యాపరంగా దక్కాల్సిన స్థానాలకంటే.. కూడా ఒకటి ఎక్కువగా కలిసివచ్చింది. ఇక్కడి మొత్తం 10 స్థానాల్లో బీజేపీ ఎనిమిది(8) స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ప్రధాన ప్రతిపక్షం సమాజ్ వాదీ పార్టీ మూడు స్థానాలు గెలుచుకునే అవకాశం ఉన్నప్పటికీ.. బీజేపీ ప్రలోభాలు పెట్టిందనే వాదన వినిపించింది. దీనికి తగ్గట్టుగానే.. ఇక్కడ ఎస్పీ కేవలం రెండు స్థానాల విజయంతో సరిపెట్టుకుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మరో స్థానం దక్కించుకుంది. మొత్తంగా బీజేపీదే పైచేయిగా సాగింది. తమ బలానికి మించి బీజేపీ మరోఅభ్యర్థిని నిలబెట్టడం గమనార్హం. అంతేకాదు.. క్రాస్ ఓటింగును ప్రోత్సహించడం ద్వారా తన బలానికి మించి మరో స్థానాన్ని కమల నాథులు రాబట్టారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని ఊహించని సీట్లను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ వ్యూహానికి అడ్డుకట్ట వేయలేక పోయింది. దీంతో బీజేపీ ఒక సీటును ఇక్కడ కైవసం చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను దక్కించుకోగా, నాలుగో స్థానం కోసం బరిలోకి దిగిన బీజేపీ-జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థి ఓటమిపాలయ్యారు. మొత్తంగా చూస్తే.. నాలుగు స్థానాలు దక్కించుకునే అవకాశాన్ని ఇక్కడ కాంగ్రెస్ వదులుకున్నట్టు అయింది. ఉత్తరాదికి-ఈశాన్యానికి అటు ఇటు ఉండే హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక్క రాజ్యసభ స్థానానికి ఎన్నిక జరిగినా.. తీవ్ర ఉత్కంఠ మాత్రం కొనసాగింది. వాస్తవానికి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఉంది. అయినప్పటికీ.. రాజ్యసభ ఎన్నికలపై పట్టు కోల్పోయిందనే వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ బలాబలాలను చూస్తే.. కాంగ్రెస్‌కు 45 మంది, బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు, మరో ముగ్గురు ఇండిపెండెంట్లు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగి ఉంటే.. ఫలితం అనుకూలంగా వచ్చేది. కానీ, ముందు నుంచి అతిధీమా వ్యక్తం చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ కు, ఆయనకు సమానంగా చెరో 34 ఓట్లు వచ్చాయి. దీంతో డ్రా తీయగా విజయం మహాజన్ ను వరించింది

## నిరుద్యోగులకు తీపి కబురు! నేడో.. రేపో.. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రేపు లేదా ఎల్లుండి (గురువారం లేదా శుక్రవారం) వెలువడే అవకాశం ఉంది.మే 3వ వారంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించిన అధికారులు అందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో పది రోజులపాటు పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని, ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ కూడా ఖరారైనట్లు సమాచారం. పాత నోటిఫికేషన్‌కు వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్ తయారీ చేస్తున్నామని అధికారులు తెలిపారు. గత డీఎస్సీకన్నా పోస్టుల సంఖ్య పెరగడంతో భారీగా దరఖాస్తులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రశ్నపత్రాలు మొదలు ఫలితాల వరకూ సాంకేతికతను వినియోగించేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.కాగా మొత్తం 11,062 టీచర్ పోస్టులకు గానూ విద్యాశాఖ ప్రతిపాదించగా దీనికి ఆర్థిక శాఖ నుంచి ఇప్పటికే అనుమతి కూడా లభించింది. దీంతో నేడో, రేపో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. వాస్తవానికి బుధవారమే నోటిఫికేషన్ ఇవ్వాలని భావించినా షెడ్యూల్ ఖరారు, సాఫ్ట్‌వేర్ రూపకల్పనకు తుది మెరుగులు దిద్దాల్సి ఉండటంతో కాస్త ఆలస్యం అయిందని అధికారులు తెలిపారు. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చారు. వాటితోపాటు కొత్త పోస్టులు కలుపుకొని డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కారణంగా పాత నోటిఫికేషన్‌ను రద్దు చేశారు. అయితే గతంలో వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌కు రూపకల్పన చేస్తున్నామన్నారు. విద్యాశాఖలో మొత్తం 21 వేల



టీచర్ పోస్టుల ఖాళీలున్నట్లు విద్యాశాఖ తెలిపింది. వాటిల్లో ఎస్‌జీటీలను నేరుగా నియమించడానికి వీలుంది. దీంతో ప్రస్తుతం వెలువడనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌లో 11,062 పోస్టుల్లో 6,500 పోస్టులు ఎస్‌జీటీలే ఉండే వీలుంది. ఇక స్కూల్ అసిస్టెంట్ ఖాళీలపై మరికొంత స్పష్టత రావాల్సి ఉంది. పదోన్నతుల ద్వారా ఎస్‌జీటీలతో 70 శాతం వరకూ భర్తీ చేవామని, మిగిలిన 30 శాతం నేరుగా నియామకం చేపడతామన్నారు. పదోన్నతులకు సంబంధించి న్యాయ వివాదం ఉండటంతో స్కూల్ అసిస్టెంట్ పోస్టులపై తుది నిర్ణయానికి రాలేకపోతున్నారు. కాబట్టి 1500 నుంచి 2000 వరకూ ఎస్‌ఏ పోస్టులను నేరుగా డీఎస్సీ ద్వారా చేపట్టే వీలుందని అంచనా. భాషా పండితులు, పీఈటీలు ఇతర పోస్టులు కలుపుకొని మొత్తం 11,062 పోస్టులకు ప్రకటన వెలువడే వీలుందని తెలుస్తోంది. గతేడాది ప్రకటించిన డీఎస్సీకి 1,77,502 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే దాదాపు 4 లక్షల మంది టెట్‌లో అర్హత సాధించారు. ఈసారి పోస్టులు పెరగడంతో భారీగా దరఖాస్తులు వచ్చే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# క్రాస్ రోడ్ లో కాపు రామచంద్రారెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 28 వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విజయవాడలో బీజేపీ అగ్రనేతల్లో ఒకరు అయిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీ అయ్యేందుకు ప్రయత్నించారు. ఆయన విజయవాడ పర్యటనకు రావడంతో.. కాపు రామచంద్రారెడ్డి విజయవాడలో ఆయన బస చేసిన హోటల్ వద్దకు వెళ్లారు. పు రామచంద్రారెడ్డి సీనియర్ నాయకుడు. సీఎం జగన్ కు నమ్మిన బంటు. కానీ జగన్ ఆయనకు టికెట్ నిరాకరించారు. తనకు సీటు ఇవ్వకపోవడంపై సీఎం క్యాంప్ కార్యాలయం దగ్గరే రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నీకు గుడ్ బై అంటూ సీఎం క్యాంప్ కార్యాలయానికి సెల్యూట్ చేశారు. జగన్ నమ్ముకుని వచ్చినందుకు తమ జీవితాలు నాశనం అయ్యాయని వాపోయారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. షర్మిల పిసిసి పగ్గాలు అందుకోవడంతో ఆమె వెంట నడుస్తారని టాక్ నడిచింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘువీరారెడ్డి ఆశీర్వాదం తీసుకోవడంతో.. కాంగ్రెస్ లో చేరిక లాంఛనమేనని ప్రచారం జరిగింది.కానీ ఎందుకో ఆ పార్టీలో చేరలేదు.కొద్దిరోజుల కిందట కాపు రామచంద్రారెడ్డి మెత్తబడినట్లు వార్తలు వచ్చాయి. తిరిగి ఆయన వైసీపీలో చేరతారని ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే ఆయన వ్యాఖ్యానాలు కొనసాగాయి. జగన్ పై తాను విమర్శలు చేయనని కూడా ఆయన చెప్పుకొచ్చారు. వ్యతిరేక ప్రచారం చేయనని కూడా అన్నారు. అయితే ఈరోజు విశాఖ పర్యటనకు వచ్చిన రాజ్ నాథ్ సింగ్ కు కాపు రామచంద్రారెడ్డి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పురందేశ్వరి దగ్గరుండి ఆయనను కేంద్రమంత్రి తో కలిపించారు. ఆయన కుటుంబ సమేతంగా వచ్చి కలవడంతో.. తప్పకుండా బిజెపిలో చేరతారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేనల మధ్య పొత్తు కుదిరింది.



బిజెపి సైతం కూటమిలోకి వస్తుందని ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో వైసిపిలో టిక్కెట్ దక్కని చాలామంది నాయకులు బిజెపికి టచ్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే బిజెపిలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. అందుకే బిజెపి అగ్రనేతలు ఎవరికీ హామీ ఇవ్వడం లేదు. కానీ పొత్తు వ్యవహారం తేలాక చేరికలపై బీజేపీ దృష్టి పెట్టి అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కాపు రామచంద్రారెడ్డి చేరిక విషయంపై ఒకటి, రెండు రోజుల్లో క్లారిటీ రానున్నట్లు సమాచారం.అయితే ఆయనను అనుమతించలేదని తెలుస్తోంది. ఏపీ బీజేపీ నేతలతో మాట్లాడి వచ్చారు. రాజనాథ్ సింగ్ ను కలిసేందుకే వచ్చాననని.. మా జిల్లాకు సంబంధం లేని మీటింగ్ ఇక్కడ జరుగుతుంది.. అందుకే మీటింగ్ లో నుంచి బయటికి వచ్చేశానని మీడియాతో చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరాలో పూర్తి గా ఏ నిర్ణయం తీసుకోలేదని.. స్పష్టం చేశారు. కానీ వైసిపి ని పూర్తిగా వదిలేశాను... ఆ పార్టీ తో నాకు సంబంధం లేదన్నారు. వచ్చే ఎన్నికలలో తాను పోటీ చేస్తున్నానని.. ఏ పార్టీ అనేది త్వరలో చెబుతానన్నారు. మంగళగిరిలో జరుగుతున్న వైసిపి మీటింగ్ నుంచి నాకు ఎటువంటి సమాచారం లేదని.. రాజ్ నాథ్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చానన్నారు. త్వరలోనే అన్నివిషయాలు వివరిస్తానని.. ఆ తరువాత రాష్ట్రం లో పరిస్థితులు పై మాట్లాడతానని చెప్పుకొచ్చారు. కాపు రామచంద్రారెడ్డి గతంలో కాంగ్రెస్ లోచేరాలని అనుకున్నారు. మడకశిర వెళ్లి రఘువీరారెడ్డితో సమావేశం అయ్యారు. రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి, తన భార్య కాపు భారతి రెడ్డి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పోటీలో ఉంటామని చెబుతున్నారు. కాంగ్రెస్ లో చేరాలని అనుకున్నా.. మళ్లీ బీజేపీ వైపు చూస్తున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కాపు రామచంద్ర రెడ్డికి వైఎస్ జగన్ కూడా పలుమార్లు టిక్కెట్ ఇచ్చారు. వైఎస్ఆర్సిపీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి వెంట వచ్చిన నేతగా గుర్తింపు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాపు రామచంద్ర రెడ్డి కి టికెట్ ఇవ్వటం కుదరదు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలపడంతో కాపు రామచంద్ర రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తాడేపల్లి సీఎంవో కార్యాలయం నుంచి బయటకు వచ్చి సీఎం క్యాంప్ ఆఫీసుకు సెల్యూట్ చేశారు. జగన్మోహన్ రెడ్డి నమ్మించి గొంతు కోశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీలో టిక్కెట్ ఇచ్చినా చేరేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు. కానీఏ పార్టీ నుంచి ఆయనకు ఆహ్వానం అందడం లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనపై పెద్దగా ఆసక్తి చూపించ లేదు. బీజేపీ పొత్తులు పెట్టుకుంటే.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆ పార్టీ నుంచి టీడీపీ మద్దతుతో బీజేపీ తరపున పోటీ చేయవచ్చన్న ఆలోచనతో ఆయన బీజేపీలో చేరేందుకు ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే ఏపీ బీజేపీ నేతలు ఆయనను పట్టించుకోలేదు.

## నాటుబాంబు పేలి ఆవుకు తీవ్ర గాయాలు

చిత్తూరుచిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలో నాటుబాంబు పేలి ఆవుకు తీవ్ర గాయాలయ్యాయి. 89 పెద్దూరు గ్రామ సమీపంలో ఘటన చోటుచేసుకుంది. గడ్డి అనుకుని ఆవు మేసే సమయాన వణ్యప్రాణుల కోసం ఏర్పరిచిన నాటుబాంబు నమలడం ఒక్కసారిగా పేలి ఆవు నోటి క్రింద బాగం చల్లా చెదిరింది. ఘటన స్థలంకు చేరుకున్న ఆవు యజమాని, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. రామకుప్పం మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేటగాళ్లు పేట్రేగిపోతున్నారు. నాటు బాంబులు పేలి వన్యప్రాణులు గాయపడిన ఘటనలు తరచూ చోటు చేసుకుంటూనే ఉంది. తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా అటవి శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేటగాళ్ల దుశ్చర్యలను నివారించాలని రైతులు కోరుతున్నారు

# మైలవరం వసంతదే... పెనమలూరుకు దేవినేని



విజయవాడ, ఫిబ్రవరి 28 కృష్ణా జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రధాన పార్టీలైన వైసీపీ, తెలుగుదేశం పార్టీలు అభ్యర్థులు ఎంపిక విషయంలో జాగ్రత్త వహిస్తున్నాయి. ఇటు నుంచి అటు, అటు నుంచి అభ్యర్థుల జంపింగ్ చేస్తున్నారు. తాజాగా మైలవరం నియోజకవర్గంలోనూ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. ఇక్కడి సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వసంత కృష్ణ ప్రసాద్ వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. రెండు రోజుల్లో టీడీపీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు.గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. గత కొన్నాళ్లుగా నియోజకవర్గ ఇన్చార్జ్గానూ ఆయన ఉన్నారు. కానీ, ఈ సీటును సిటింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్కు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సిద్ధపడినట్టు తెలుస్తోంది. రెండో విడత జాబితాలో ఆయన పేరును ప్రకటించే చాన్స్ ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నారు. పార్టీలో చేరిన తరువాత ఈ మేరకు ప్రకటన ఉండే అవకాశముంది.మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సిటింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మధ్య తీవ్రస్థాయిలో విభేధాలు ఉన్నాయి. ఇరువురు నేతలు మొన్నటి వరకు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. మైలవరంలో దేవినేని ఓటమే లక్ష్యంగా రాజకీయాలు నెరిపిన కృష్ణప్రసాద్ గడిచిన ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. రానున్న ఎన్నికల్లోనూ మైలవరం నుంచి పోటీ చేస్తానంటూ చెబుతూ వచ్చిన కృష్ణప్రసాద్ అనుకున్నట్టుగానే అక్కడ పోటీకి సిద్ధపడుతున్నారు. కాకపోతే ఈసారి తెలుగుదేశం పార్టీ నుంచి ఆయన పోటీ దాదాపు కన్ఫార్మ్ అయింది. ఈ నేపథ్యంలో వసంత కృష్ణప్రసాద్కు మైలవరం సీటు కేటాయిస్తే.. మాజీ మంత్రి దేవినేనికి ఎక్కడ సీటు ఇస్తారన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. ఇందుకు టీడీపీ అధిష్టానం ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తున్నట్టు చెబుతున్నారు. దేవినేని ఉమా మహేశ్వరరావుకు పెనమలూరు సీటు ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఉమాకు చంద్రబాబు హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు. కానీ, ఉమామహేశ్వరరావు మైలవరం నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధపడతారా.? లేదా..? అన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. వైసీపీ సిటింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ రెండు రోజుల్లో టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సీటు కేటాయింపుపై హామీ లభించిన తరువాతే టీడీపీలో చేరాలని ఆయన నిర్ణయించుకున్నట్టు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా టీడీపీ అధిష్టానం నుంచి హామీ లభించడంతో పార్టీలో చేరడానికి ఆయన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ మేరకు టీడీపీ నాయకులతోనూ ఆయన సమావేశమయ్యారు. పార్టీలో చేరుతున్నానని, అంతా సహకరించాలని ఆయన కోరినట్టు చెబుతున్నారు. దేవినేతి ఉమాతో తనకు వ్యక్తిగత వేభేదాలు లేవన్న వసంత.. ఇద్దరం ఇప్పటి వరకు వేర్వేరు దారుల్లో ఉన్నామని, ఇప్పుడు ఒకే దారిలో నడవాల్సి ఉన్నందున టీడీపీ పెద్దల సమక్షంలో ఆయన్ను కలుస్తానని వసంత నేతల సమక్షంలో వెల్లడించారు.

# అమరావతి రైతులకు భారీ ఊరట

గుంటూరు, ఫిబ్రవరి 28 ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట లభించింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దు చేస్తూ 862 మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్లాట్ల రద్దు, సీఆర్డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.గతంలో భూసమీకరణ కింద రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాట్లు కేటాయించింది. వీటిని రద్దు చేస్తూ మొత్తం 862 మందికి సీఆర్డీయే కమిషనర్ నోటీసులు జారీ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ సదరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. సీఆర్డీయే చట్టం కింద భూసమీకరణలో ఇచ్చిన ప్లాట్లను రద్దు చేయడంపై వాదనలు జరిగాయి. ఈ ప్లాట్ల రద్దు సీఆర్డీయే చట్టానికి విరుద్ధమని న్యాయవాది ఇంద్రనీల్ బాబు వాదనలు వినిపించారు. అసలు సీఆర్డీయే మాస్టర్ ప్లాన్ కు విరుద్ధంగా కమిషనర్ ఈ నోటీసులు జారీ చేశారని వాదించారు. ప్రభుత్వం మాత్రం సీఆర్డీయే చట్టంలో మార్పులు చేశామని, కాబట్టి ఈ నోటీసులు చెల్లుతాయని వాదించింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు .. సీఆర్డీయే కమిషనర్ రైతులకు ప్లాట్లు రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసుల్ని రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. దీంతో రైతులకు భారీ ఊరట దక్కినట్లయింది. ఇప్పటికే రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు సక్రమంగా లేకపోవడంతో పాటు వారికి కౌలు కూడా దక్కడం లేదు. రాజధానిగా అమరావతిని ప్రకటించినప్పుడు ఎందరో రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు. కొందరు ఇవ్వడానికి విముఖత చూపారు. ప్రభుత్వం ల్యాండ్పూలింగ్ విధానాన్ని ప్రకటించింది. ప్రతిఫలంగా సదరు రైతులకు నిర్ణయించిన ధర ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే ల్యాండ్పూలింగ్ భూముల్లో అమరావతికి భూములిచ్చిన రైతులకు స్థలాల కేటాయింపు జరిగింది. ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. రిజిస్ట్రేషన్ కాని ఆ స్థలాలను ఉపయోగించుకోవడానికి, అవసరాలకు అమ్ముకోవడానికి లేకుండా పోతోందంటూ, వాటిని మార్చి ఇవ్వాలని వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుంచి రైతులు సీఆర్డీఏ అధికారులను వేడుకొంటున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో స్పందించని రాష్ట్రప్రభుత్వం, సీఆర్డీఏ ఉన్నట్టుండి ఇప్పుడు సదరు ప్లాట్లు రద్దుచేసుకోవాలని, వేరేచోట ప్లాట్లు కేటాయిస్తామని నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులు చట్ట విరుద్ధం కావడంతో కోర్టు కొట్టి వేసింది

# పవన్ త్యాగశీలి...



రాజమండ్రి, ఫిబ్రవరి 28 టిడిపి,జనసేన తొలి జాబితాను ప్రకటించాయి. పొత్తులో భాగంగా జనసేనకు 24 అసెంబ్లీ స్థానాలతో పాటు మూడు పార్లమెంట్ స్థానాలు ఇచ్చేందుకు టిడిపి అంగీకరించింది. టిడిపి 94 మంది అభ్యర్థులను ప్రకటించగా.. జనసేన ఐదుగురు అభ్యర్థులను ఖరారు చేస్తూ పేర్లు ప్రకటించింది. అయితే రెండు పార్టీల్లోనూ అసంతృప్తులు బయటపడ్డాయి. కానీ వాటిని అధిగమించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రెండు పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట మాత్రం ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. సీటు తమకంటే తమకే నంటూ వారు పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నారు. దీంతో ఒక రకమైన గందరగోళం నెలకొంటుంది.జనసేన కీలక నేత కందుల దుర్గేష్ పోటీ చేయాలని చూస్తున్నారు. పవన్ సైతం రాజమండ్రి రూరల్ జనసేనదేనని తేల్చి చెప్పారు. అయితే అక్కడ టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉన్నారు. ఆయన పొలిట్ బ్యూరో సభ్యుడే కాదు.. టిడిపి వ్యవస్థాపక సభ్యుడు కూడా. తన సీటును వేరెవరికి ఎలా ఇస్తారని ఆయన గట్టిగానే ప్రశ్నించారు. ఆ సీటు విషయంలో చంద్రబాబు విజ్ఞప్తి మేరకు పవన్ పునరాలోచించారు. ఆ సీటు బదులు జనసేనకు నిడదవోలు ఇస్తుందని.. అక్కడ నుంచి పోటీ చేయాలని దుర్గేష్ కు పవన్ సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ లెక్కన దాదాపు రాజమండ్రి రూరల్ లో బుచ్చయ్య చౌదరి పోటీ చేసేందుకు దాదాపు మార్గం సుగమం అయ్యింది.అయితే ఈ నియోజకవర్గ ఒక కొలిక్కి వచ్చిందనగా.. తెరపైకి భీమిలి నియోజకవర్గం వచ్చి పడింది. పొత్తులో భాగంగా భీమిలిని జనసేనకు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ సీటు పై గంటా శ్రీనివాసరావు ఆశలు పెట్టుకున్నారు.ఇదే విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అయితే చంద్రబాబు మాత్రం చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని గంటాకు సూచించారు. కానీ గంటా శ్రీనివాసరావు అందుకు సుముఖంగా లేరు. తనకు భీమిలి సీటు కేటాయించాలని కోరుతున్నారు. అందుకోసమే భీమిలి నియోజకవర్గం నుంచి జనసేనను తప్పించి.. వేరే నియోజకవర్గాన్ని కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే రాజమండ్రి రూరల్ విషయంలో జనసేన త్యాగం చేసిందని.. బలం ఉన్న భీమిలిని వదులుకోవడం కష్టమేనని జనసేనలో టాక్ నడుస్తోంది. అయితే పవన్ కు గంటా సన్నిహిత నేత. ఆపై న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీంతో పవన్ జనసేన సీటును తప్పకుండా వదులుకుంటారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అదే నిజమైతే విశాఖలో భీమిలి స్థానంలో జనసేనకు కేటాయించే నియోజకవర్గం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్లారిటీ రానుంది.

మాట్లాడే హక్కు ఎక్కడకేవలం 24 సీట్లకే తలొగ్గడం ఏమిటని పవన్ గురించి మాట్లాడుతున్నారని... 2019లో ఆయనను గెలిపించుకోలేని మనకు ఆయన గురించి మాట్లాడే హక్కు ఉందా? అని హైపర్ ఆది ప్రశ్నించాడు. సొంత కష్టార్జితంతో పార్టీని నడుపుతున్న గొప్ప నాయకుడు పవన్ అని కొనియాడాడు. రోజుకు రెండు కోట్ల రెమ్యునరేషన్ తీసకునే పవన్... సంపాదన మొత్తాన్ని సహాయ కార్యక్రమాలకు పెట్టేసి... ఇప్పుడు దాదాపుగా అప్పు చేసి పార్టీని నడుపుతున్నారని చెప్పాడు. చిన్న పరీక్షలో ఫెయిల్ అయతేనే మనం పది రోజులు బయటకు రాలేమని... అలాంటిది రెండు చోట్ల ఓడిపోయినా రెండో రోజే కౌలు రైతుల కష్టాలు తీర్చిన గొప్ప మనసు పవన్ దని కొనియాడాడు. కులాన్ని, పార్టీని తాకట్టు పెట్టారని, ప్యాకేజీ తీసుకున్నాడని చాలా ఈజీగా కామెంట్ చేస్తున్నారని... ఇలాంటి మాటలు ఎందుకని హైపర్ ఆది అన్నాడు. ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కంటే అధికారంలో ఉన్న వైసీపీ వద్ద ఎక్కువ డబ్బు ఉందని... అలాంటప్పుడు వైసీపీ దగ్గరకు పవన్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించాడు. అభిమానించడం అంటే మనకు అనుకూలంగా ఉన్నప్పుడు జై కొట్టడం... అనుకూలంగా లేనప్పుడు బై చెప్పడం కాదని అన్నాడు. నాయకుడు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉండటాన్నే అభిమానం అంటారని చెప్పారు. మన నాయకుడిని తక్కువ చేసి మాట్లాడకూడదని హితవు పలికాడు.

# చంద్రబాబుకు బిగ్ టాస్క్

విజయవాడ, ఫిబ్రవరి 28 తెలుగుదేశం పార్టీకి పెద్ద అండ సోషల్ మీడియా. ఆ పార్టీకి చెందిన సోషల్ మీడియా ఇటీవల కాలంగా బలంగా పనిచేస్తోంది. మరోవైపు ఓ జర్నలిస్టుల బృందం సైతం సహకారం అందిస్తుంది. మంచి పదజాలాలతో సాగే కథనాలు దర్శనమిస్తుంటాయి. అదే సమయంలో ఎల్లో మీడియాలో.. పొత్తులపై కథనాలు, భాగస్వామ్య పార్టీలపై ఒత్తిళ్లతో ఒక రకమైన హైప్ క్రియేట్ చేసే పనిలో ఒక టీం పని చేస్తుందని ప్రచారం జరుగుతోంది.సీట్ల సర్దుబాటులో భాగంగా జనసేనకు తెలుగుదేశం పార్టీ 24 అసెంబ్లీ, మూడు పార్లమెంట్ స్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. దీనిపై జనసైనికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంత తక్కువ సీట్లు కేటాయిస్తారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీనిని అలుసుగా చేసుకుని ప్రత్యర్థి పార్టీల సోషల్ మీడియా రెచ్చిపోతోంది. ఈ తరుణంలో పవన్ ప్రత్యేక ప్రకటన చేశారు. గత ఎన్నికల్లో జనసేనకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని.. అందుకే ఎక్కువ సీట్లు డిమాండ్ చేసే పొజిషన్లో జనసేన లేకపోయిందని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు దీనినే హైప్ చేసేందుకు చంద్రబాబు ప్రత్యేక టీం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 24 అసెంబ్లీ సీట్లు జనసేనకు ఇవ్వడం సముచితమేనని.. ఈ స్థానాల్లో జనసేన ను గెలిపించి పవన్ స్టామినాను పెంచాలని.. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో జనసేన బలీయమైన శక్తిగా ఎదుగుతుందని.. పవన్ ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ ఉంటుందని ప్రచారం ప్రారంభించినట్లు తెలుస్తోంది. జనసైనికుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించడం అన్నది ఈ బృందం ముఖ్య ఉద్దేశం.ఇప్పటివరకు పొత్తులపై బిజెపి ముందుకు రావడం లేదు. అగ్రనేతలు పెద్దగా స్పందించడం లేదు. దీంతో బిజెపి వైసిపి ట్రాప్ లో ఉందని.. జగన్ కు ఇబ్బంది పెట్టే ఉద్దేశం బిజెపికి లేదని తెలుగుదేశం సోషల్ మీడియా ఒక రకమైన ప్రచారం చేయడం ప్రారంభించింది. అయితే దీని వెనుక సైతం పెద్ద టాస్క్ ఉన్నట్లు తెలుస్తోంది.

# వైసీపీకి మాగుంట రాజీనామా

ఒంగోలు, ఫిబ్రవరి 28ఒంగోలు వైఎస్ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి రాజీనామా చేశారు. పార్టీకి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు. గత కొద్ది రోజులుగా వైసీపీ అధిష్ఠానం నిర్ణయాల పట్ల మాగుంట అసమ్మతితో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ కూడా ఒంగోలు ఎంపీ టికెట్ ను ఈసారి ఆయనకు నిరాకరించింది. దీంతో మాగుంట పార్టీని వీడతారని ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్లుగానే తాజాగా ఎంపీ మాగుంట రాజీనామా చేశారు. ఆయన టీడీపీలో చేరతారని తెలుస్తోంది. నేడో రేపో చంద్రబాబును కలిసే అవకాశం ఉందని సమాచారం.. మాగుంట కుటుంబానికి ప్రకాశం జిల్లా రాజకీయ జన్మనిచ్చిందని అన్నారు. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు వచ్చి 33 సంవత్సరాలు గడిచిందని గుర్తు చేసుకున్నారు. ఎనిమిది సార్లు పార్లమెంట్, రెండు సార్లు అసెంబ్లీ, ఒకసారి ఎమ్మెల్సీగా తాను పోటీ చేశామని గుర్తు చేసుకున్నారు. మాగుంట కుటుంబానికి అహం లేదు.. ఆత్మగౌరవం ఉందని.. గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ఇప్పటిదాకా 11సార్లు తాను ఎన్నికల బరిలో నిలబడ్డానని గుర్తు చేసుకున్నారు. “మా ఇంటికి బీదవాడు వచ్చినా, ధనిక వ్యక్తి వచ్చినా ఒకే ట్రీట్మెంట్ ఉంటుందని అందరూ అంటారు. మాగుంట కుటుంబానికి బాగా ఆత్మగౌరవం ఉంది. ఇగో లేదు. ప్రతి ఒక్కరికీ సెల్ఫ్ రెస్పెక్ట్ అనేది ఉంటుంది” అని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కుమారుడిని బరిలోకివచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తాడని ఆయన ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల వైసీపీని వీడుతున్నామని అన్నారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

## ...ఆళ్లగడ్డ బిజెపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి వైసిపి లో చేరుతున్నట్లు సమాచారం....

ప్రస్తుతం విజయవాడలో వున్నట్టు తెలుస్తోంది... ఈ రోజు ఉదయం వైసిపి ప్రభుత్వ సలహా దారులు సజ్జల రామకృష్ణా రెడ్డినీకలుస్తున్నట్టుసమాచారం..ఆళ్లగడ్డలోబిజెపి కి... నంద్యాల లో తెలుగుదేశం కు భూమా వారసులు షాక్.

# పట్టణంలో అవి నీతి, అరాచకాలు, భూ కబ్జాలే

**అభిరుచి మధు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్**





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28- నంద్యాల పట్టణంలో అవినీతి అరాచకాలు భూ కబ్జాలు వైకాపా ప్రభుత్వం పాలన సాగిస్తోందని భాజపా నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆరోపించారు. ప్రజా పోరు యాత్రలో భాగంగా బుధవారం పొన్నాపురం కాలనీ. ఎన్ జీ ఓ కాలనీ. బ్యాంకు సెంటర్. నూనెపల్లె. గవర్నమెంట్ హాస్పిటల్. సాయి బాబా నగర్. ప్రాంతాల్లో భాజపా నాయకులు పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు. అవినీతి పాలన. రౌడీ లు రాజ్యమేలుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం .వేల కోట్లు ఇస్తే వైకాపా ప్రభుత్వం తాను ఇచ్చినట్లు గా చెప్పుకుంటు అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు రైతులకు కేంద్ర ప్రభుత్వం రైతు భరోసా 2000- రూ అకౌంట్లలో వేస్తే దానిని కూడా వైయస్ ఆర్ రైతు భరోసా అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కశెట్టి చంద్రశేఖర్, నాయకులు రామకృషా రెడ్డి, స్వాతి, నిమ్మకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్స్ మా ఇంటి మనుషులే : ఛైర్ పర్సన్ మాబున్నిసా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28- శానిటేషన్ వర్కర్స్ మా ఇంటి మనుషులాగా చూసుకుంటామని మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ ఆవరణంలో కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో 104 మంది పర్మినెంటు శానిటేషన్ వర్కర్స్ కు నిత్యం వారి పనులకు ఉపయోగపడే సబ్బులు. నూనె. బట్టలు. చెప్పులు. సంవత్సరానికి సరిపడు వస్తువులను మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా. కమిషనర్ నిరంజన్ రెడ్డి. వైస్ ఛైర్మన్లు పాంషావలి. గంగిశెట్టి శ్రీధర్. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. ఎమ్ఈఓ రమణ మూర్తి . డీఈ మదు కుమార్ . ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శానిటేషన్ వర్కర్స్ కు ఎల్ల వేళల్లో ఎప్పుడు మేము అందుబాటు లో ఉంటామని తెలిపారు. పట్టణం శుభ్రం గా ఉందంటే అది శానిటేషన్ వర్కర్స్ దే అని అన్నారు. అనంతరం కొత్త వాహనాలకు (చెత్త సేకరణకు రెండు వాహనాలు ఒక గల్పర్ కు) పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నీసా. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. వైస్ ఛైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్. పాంషావలి. శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 28విభారెన్యూస్ :-ఆళ్లగడ్డ పట్టణంలో ని కడప రోడ్డులో ఉన్న ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపల్ నాగరాజు, కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సైన్స్ టీచర్ జి లింగమయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి బృందం కాంతి కిరణాలపై పరిశోధన సాగించి మొదటి నోబుల్ బహుమతి సాధించిన భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమిర్ భాష మాట్లాడు తూ ఎందరో భారతీయ శాస్త్రవేత్తల స్మరించుకొని వారి కృషిని కొనియాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. సైన్స్ టీచర్ లింగమయ్యను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. విద్యార్థులు రూపకల్పచేసిన సైన్స్ ప్రాజెక్ట్ వాటర్ ప్యూరీ ఫై ఎర్, సోలార్ ఎనర్జీ, చంద్రయాన్ 3 ప్రయోగం, హార్ట్ బీట్స్, లావా పర్వతాలు, గృహ నిర్మాణాలు వాటి విషయాలు చెప్పడం సైన్స్ డేకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. అలాగే వై పి పి యం ప్రభుత్వ హైస్కూల్లో సైన్స్ ప్రాజెక్ట రూపకల్పనలో ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ రూపకల్పనలో ప్రదర్శనలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి చంద్రయాన్ 3 సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి విద్యార్థులు చెప్పిన విషయాలు విని విద్యార్థులు విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల విద్యాధికారి శోభా వివేకవతి పాల్గొన్నారు. చంద్రయాన్ 3 ప్రపంచ నలుమూలల భారత దేశ జాతీయ పతాకాన్ని రెపరెపలాడించి జాతి ఘనతకు ఉన్న తెచ్చిన మన విజ్ఞాన వీరులైన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడం, స్మరించుకోవడం జాతీయ సైన్స్ దినోత్సవం లో విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు స్ఫూర్తిగా నిలిచారు.

# విజ్ఞాన శాస్త్రం లేనిదే జీవిత మనుగడ లేదు....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 28 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి-2 రాజేశ్వరి గారు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,వారు మాట్లాడుతూ చంద్రశేఖర వెంకట రామన్ భారత్ కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త అని, రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. "పారదర్శక పదార్థం గుండా కాంతి ప్రయాణించినప్పుడు.. అది చెల్లాచెదురుగా ఉంటుంది. ఇది తరంగదైర్ఘ్యం మరియు శక్తిలో మార్పులకు దారితీస్తుంది. దీనినే రామన్ ఎఫెక్ట్ అంటారు". 1928, ఫిబ్రవరి 28న సి.వి.రామన్ ఈ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు. భౌతిక శాస్త్ర రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను 1930లో ఆయనకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి కూడా లభించింది. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు రవిశేఖర్, వెంకట రమణ,వెంకట లక్ష్మి,సుబ్బారాయుడు, రఘునాథ్, ఎస్తేరమ్మ,రమేష్, శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్ - "స్వదేశీ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్". భారత దేశ సమగ్ర అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం తో పాటు, దేశీయంగా వివిధ వర్గాల పౌరులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్స్ ను, సైంటిఫిక్ రీసెర్చ్ ను ప్రోత్సహించడానికి ఈ థీమ్ కు రూపకల్పన చేశారన్నారు.మానవ సంక్షేమంలో శాస్త్రవేత్తల కృషి, విజయాలను గుర్తించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన విధానాన్ని అర్థం చేసుకోవడం, అలాగే, ఈ రంగంలో మరింత కృషి చేయాల్సిన అంశాలను అన్వేషించి ఆ దిశగా కృషి చేయడం.. తదితర మార్గాలు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కోవడానికి ఉన్న ఉత్తమ మార్గాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖాధికారి-2 రాజేశ్వరి గారిని శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. విద్యార్థులు సైన్స్ ఉపాధ్యా యులను సన్మానించారు. విద్యార్థులు వినోద కార్యక్రమాలు తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన అనేక కృత్యాలు, ప్రయోగాలు, వర్కింగ్ ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసా ద్, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు, లక్ష్మి కాంత రెడ్డి, మద్దిలేటి, విజయకుమార్, సుభాన్, జయసుబ్బారాయుడు, శివన్న, బాబు, ఆదినా రాయణ, లీలావతమ్మ, సంజీవరెడ్డి, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, రావు, మహేష్,అల్లి పీరా, పాల్గొన్నారు

# రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28-రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలపై రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపామని... త్వరలోనే పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జేసీ ఛాంబర్ లో ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ కుమార్, ప్రసాద్ రెడ్డి, బిజెపి పార్టీ తరఫున చంద్రశేఖర్, వైయస్సార్సీపి తరఫున అమృత రాజు, సాయిరాం రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ తరఫున పూల నరసింహులు, బీఎస్పీ పార్టీ తరఫున శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీలను ఆమోదం కొరకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు సమర్పించామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన కాలేజీలోనే ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వినియోగిస్తామన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి చేర్పులు, మార్పులు సంబంధించి రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపామని... త్వరలోనే పరిష్కరిస్తామని జేసీ వివరించారు. తొలగింపులకు సంబంధించి 4500 జాబితా ఎన్నికల సీఈఒక పంపామని, ఇంకా 2300 జాబితా పంపాల్సి ఉందని వివరించారు. జిల్లాకు 86 వేల ఓటరు గుర్తింపు కార్డులు వచ్చాయని.మార్చి 7వ తేదీలోగా ఓటర్లకు పంపిణీ చేస్తామన్నారు. నంద్యాల నియోజకవర్గానికి ఈఆర్ఓ ను కూడా త్వరలోనే భర్తీ చేస్తున్నట్లు జేసీ తెలిపారు.

# నంద్యాల సెగ్మెంట్ కు 281 పోలింగ్ బూత్లు ఏర్పాటు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28-: సార్వత్రిక ఎన్నికల కోసం నంద్యాల టౌన్. రూరల్. గోస్పాడు మండలం తో కలిసి 281 పోలింగ్ బూత్లు ను ఏర్పాటు చేసినట్లు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. నంద్యాల అసెంబ్లీ సెగ్మెంట్ లో మొత్తం 2.67.645. మంది ఓటర్లు ఉండగా అందులో 1.30.278. మంది పురుషులు, 1.37.273. మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. 94 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు.

# సూర్య ప్రకాష్ రెడ్డి ఘన స్వాగతం పలుకుదాం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 28 డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మొట్టమొదటి సారిగా శుక్రవారం డోన్ నియోజకవర్గం కి రాబోతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఘన స్వాగతం పలకాలని వారి గెలుపుకు ఇదే తొలి నాంది కావాలని ప్యాపిలి తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం నాగేశ్వరరావు యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, ఆర్ ఇ.నాగరాజు, బీసీ సెల్ జిల్లాఅధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండలం అధ్యక్షుడు రామసుబ్బయ్య, సీనియర్ టిడిపి నాయకులు చంద్రపల్లి ఆచారి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలే బాధ పరమేశ్ బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగేంద్ర తెలుగు యువత ప్యాపిలి మండలం అధ్యక్షుడు కోదండ రామయ్య యాదవ్ కలచట్ల ప్రసాదు పోదోడ్డి పుల్లారెడ్డి అల్లా బకాష్ వెంగళంపల్లి కుమార్ గౌడ్ పెద్ద పూజల్ల గోపాల్ కలచట్ల రవి రంగాపురం శ్రీరాములు సురేష్ వెంకటేష్ పెద్ద పూజల గోపాల్ సుభాష్ చంద్రబోస్ హర్ష తదితర టిడిపి నాయకులుపిలుపునిచ్చారు.

**తెలుగుదేశం పార్టీ కర్నూలు ఎంపి సీటు కురువ పంచలింగాల బస్తిపా డు నాగరాజు గారికే , సర్వేలు వెల్లడిస్తున్నాయి**

కర్నూలు జిల్లా పార్లమెంట్ ఎంపీ సీటు అభ్యర్థి పంచలింగాల కురువ నాగరాజు గారికే , సర్వేలో వెల్లడైంది.విజయం సాధించడంతో పాటు, ఏడు నియోజక వర్గంలో అద్భుత మైన పలితాలు వస్తావని ప్రజా సర్వే, అన్ని ప్రవేట్ సర్వే లో తేలింది. నిన్న పార్టీ అధినేత నేత ఫోన్ చేసి పిలిచి అతనిని పరిచయం చేసుకొని అత్యధిక, సర్వేలు చెబుతున్నాయి నిగేలుపు వృహలు అడిగి తెలుసుకున్నారు. కారణం అన్ని కులాలు, మతాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు బీసీ అభ్యర్థి గా కురువ పంచలింగాల నాగరాజు గారు గతంలో కూడా మద్దతు ఇవ్వాలని అన్ని ప్రజా సంఘాలు పూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరినట్లుతెలిపారు.. నాగరాజు గారు కురువ కులములో పుట్టిన ఆణిముత్యం. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సుపరిచితుడు. ఎమ్మెస్సీ చదివి రాజకీయ ప్రవేశం చేసి, పంచలింగాల ఎంపీటీసీ గెలిచి, వైఎస్సార్సీపీ ప్రభుత్యంలో, ఒక్క సీటు తో, ఎంపీపీ సీటు కోల్పోవడం జరిగింది. రైతు కుటుంబంలో పుట్టిన భూస్వామి.కురువ కులస్తుల మద్దతు బీసీ ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల మద్దతు వున్నది. అతనికి కురువకులమే అతనికి బలం,, బహుజనుల మద్దతు కూడ అయన బలం.కర్నూలు జిల్లా పార్లమెంట్ లో 4 లక్షల ఓట్లు కురువ కులస్తులు కలవు, అన్ని కులాలు తెగలు వెనుకబడిన కులాల వారు టీడీపీ నేతలు, బహుజనులు ,ఉద్యోగ సంఘాలు నేతలు, ఉద్యోగ సంఘాలు పూర్తిగా మద్దతు కలదు, గెలుపు వ్యూహాలు సిద్ధం చేశానాని తెలిపారు .అతని కురువ కులం గురించి, ప్రజల్లో నిజాయితీ గల కులం, మంచి స్పందన వస్తోంది. అన్నీ కులాలను కలుపు కొనే స్వబావం కలదు . బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మద్దతు వున్నది. నియోజక వర్గంలో ఎమ్మెల్యే లకు, గెలుపుకు అతని కురువ కులం బాగ పనిచేస్తారు.అన్నికులలు అనుకూల వాతావరణం వుంటుంది.

# ఫరూక్ నగర్, రైతు నగర్ లో వికసిత భారత్ సంకల్ప యాత్ర

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 28- నంద్యాల పట్టణం లో బుధవారం నాడు ఫరూక్ నగర్ రైతునగరం లో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. మెప్మా సీ ఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడమే వికసిత భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు.. 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయుటలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది , మెప్మా సిబ్బంది , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190